# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | ఆదివారం-14- డిసెంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 196 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

**పోలీసుల మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు,

మిగతా 2లో



# నేడు రెండో విడత పంచాయితీ పోరు

- 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
- దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు




**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు.

మిగతా 2లో




## మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సిఎం రేవంత్

**స్టేడియంలో రాహుల్, ప్రియాంక కూతురు, కొడుకు**

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫోటోలు దిగారు.

మిగతా 2లో

## వేములవాడలో నకిలీ నోటు కలకలం

- మహిళా సంఘం సభ్యులకు చేరిన నోటు

**రాజన్నసిరిసిల్ల, డిసెంబరు13 (తెలంగాణ ముచ్చట్లు):** వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని పొదుపు మహిళా సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు

మిగతా 2లో



## రామేశ్వరం కేఫ్‌లో అఖిలేష్ యాదవ్‌తో కేటీఆర్ భేటీ

- దక్షిణాది ప్రత్యేక టిఫిన్స్‌పై అఖిలేష్ ఆసక్తి
- సరదా విందులో రాజకీయాలపై చర్చ
- కేఫ్ యజమాని శరత్ ఘన స్వాగతం
- వంటకాల నాణ్యతను ప్రశంసించిన అఖిలేష్ యాదవ్
- లంచ్ అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి ప్రయాణం

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

రామేశ్వరం కేఫ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్ రుచులను ఆస్వాదించారు. అక్కడ లభించే ప్రత్యేకమైన టిఫిన్స్ గురించి అఖిలేష్ యాదవ్ తెలుసుకున్నారు.

2లో



## వసూళ్లు మానుకోండి

- ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని

మిగతా 7లో



## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

- వెల్లడిరచిన దక్షిణమధ్య రైల్వే


**హైదరాబాద్,డిసెంబర్13((తెలంగాణ ముచ్చట్లు):** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

మిగతా 2లో



## మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

**యువతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్**



**కోల్‌కతా, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తోన్న రోజు రానే వచ్చింది. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి ఇండియాలో అడుగుపెట్టాడు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' పేరుతో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా.. మెస్సి కోల్‌కతా చేరుకున్నాడు. కోల్‌కతా అంతా ఇప్పుడు అంతా మెస్సి జపమే చేస్తోంది. 2011 తర్వాత ఈ స్టార్ ఆటగాడు ఇక్కడికి రావడం ఇదే తొలిసారి.

మిగతా 7లో

## మెస్సీ రాకతో కోల్‌కతాలో గందరగోళం

- అభిమాన ఆటగాడి కోసం అభిమానుల రాక
- స్టేడియం వద్ద గొడవతో నిర్వాహకుడి అరెస్ట్

**కోల్‌కతా,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):**కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం అర్జెంటీనా ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీని సత్కరించే కార్యక్రమంలో పెద్ద గందరగోళం చెలరేగింది. ఈ కార్యక్రమంలో మెస్సీని చూడటానికి వేలాది మంది అభిమానులు గుమిగూడారు. కానీ వాళ్లు ఈ ఫుట్‌బాల్ స్టార్‌ను కనీసం చూడలేకపోవడంతో స్టేడియంలో

మిగతా 2లో








## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీ దున్న ధ్యాస పిల్లల మీ ద ఉండదా?
- సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు.

మిగతా 7లో

## వేర్వురు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

- 66 మంది విద్యార్థులకు అస్వస్థత
- వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి,

మిగతా 7లో



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు




దారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్శాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.



## మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఈగ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిప్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.
మెస్సి జట్టుపై 30 గోల్స్‌తో సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం సాధించింది. విన్నర్, రన్నరప్ జట్ల సభ్యులకు మెస్సి, సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ ట్రోఫీలు అందించారు. మ్యాచ్ సందర్భంగా.. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంది. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ మ్యూజికల్ ఈవెంట్ అభిమానులను అలరించింది.



## రామేశ్వరం కేఫ్‌లో అఖిలేష్ యాదవ్‌తో కేటీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)


అఖిలేష్‌కు కేటీఆర్ అక్కడే మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు. సరదాగా సాగిన ఈ విందులో ఇరువురు నేతలు దక్షిణాది రుచులను ఆస్వాదిస్తూనే.. పలు రాజకీయ, సమకాలీన అంశాలపై కాసేపు ముచ్చటించారు. రామేశ్వరం కేఫ్ యజమాని శరత్.. ఇరువురు నేతలకు ఘన స్వాగతం పలికారు. అక్కడి వంటకాలను రుచి చూసిన అఖిలేష్ యాదవ్.. వాటి నాణ్యతను, రుచిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. రామేశ్వరం కేఫ్‌లో లంచ్ అనంతరం, అఖిలేష్ యాదవ్, కేటీఆర్ అక్కడి నుండి బయలుదేరి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు.



## వేములవాడలో నకిలీ నోటు కలకలం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుంచి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు.




సంఘం సభ్యుల నుంచి అందిన మొత్తం నగదును శుక్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుంచి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్టు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

**పోలీసుల మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్, డిసెంబర్13 (తెలంగాణ ముచ్చట్లు):**

న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు..వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడిరచారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్ డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు,ఫైర్ వర్కర్స్‌పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.



## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

◆ వెల్లడిరచిన దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్,డిసెంబర్13((తెలంగాణ ముచ్చట్లు):** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్`అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లో అనకాపల్లె` సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్`గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్`హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం`అజ్మీర్ (07274), 28న అజ్మీర్`మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి`కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడిరచారు.



## మెస్సీ రాకతో కోల్‌కతాలో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద గందరగోళం మొదలైంది. తమ అభిమాన స్టార్‌ను కలవ లేకపోవడంతో అభిమానులు కోపంతో స్టేడియంలో కుర్చీలు, వాటర్ బాటిల్స్ విసిరి పెద్ద గొడవ సృష్టించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ.. కేవలం మెస్సీని చూడటానికి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేసి టిక్కెట్లు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అయినప్పటికీ తాము తమ అభిమాన ఆటగాడిని ఒక్కసారి కూడా చూడలేకపోయినట్లు తెలిపారు. స్టేడియంలో చెలరేగిన గందరగోళం తర్వాత ఈవెంట్ నిర్వాహకుడు సత్రదు దత్తాను అరెస్టు చేసినట్లు లా అండ్ ఆర్డర్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఎడిజి) జావేద్ షమీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయనపై ఎఫ్ఐఆర్




కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు. 14 ఏళ్ల తర్వాత మెస్సీ భారతదేశానికి వచ్చారు. ప్రస్తుతం ఈ ఫుట్‌బాల్ స్టార్ 'గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా దేశంలోని పలు రాష్ట్రాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా ఆయన మొదట సందర్శించిన రాష్ట్రం పశ్చిమబెంగాల్, అక్కడ అభిమానులు గొడవ సృష్టించిన తర్వాత ఈ టూర్ ఈవెంట్ మేనేజర్ సత్రదు దత్తాను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సత్రదు దత్తా 'ఎ సత్రదు దత్త ఇనిషియేటివ్' బ్యానర్ కింద పని చేస్తున్నారు. ఆయన గతంలో పీలే, డియెగో మారడోనా, కాపు వంటి దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారులతో భారతదేశంలో ఈవెంట్‌లు నిర్వహించారు. తాజాగా ఆయన కోల్‌కతాలోనే కాకుండా వివిధ నగరాల్లో మెస్సీ పర్యటనలను నిర్వహిస్తున్నారు. కోల్‌కతా తర్వాత, మెస్సీ హైదరాబాద్, ముంబై, ఢల్లీలను సందర్శించనున్నారు.







# మహిళా కార్మికులకు న్యాయబద్ధంగా వేతనాలు పెంచాలి





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మహిళా కార్మికులకు న్యాయబద్ధంగా వేతనాలు పెంచాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.వేతనాలు న్యాయంగా పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.శనివారం నాచారం పారిశ్రామిక వాడలోని షాహీ ఎక్స్పోర్ట్స్ కంపెనీ వద్ద మహిళా కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని కోరుతూ నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొని కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.కార్మికుల పాలిట గుదిబండగా మారిన జీఓ నంబర్ 44ను వెంటనే సవరించి, వేతనాలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మహిళా కార్మికుల కష్టాన్ని ప్రభుత్వం, యాజమాన్యం గుర్తించి న్యాయం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా స్పందించిన కంపెనీ జీఎం మురళి మాట్లాడుతూ, వేతనాల పెంపు తమ పరిధిలో లేదని, ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంప్రీతి తెలుగు కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి





**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** కాప్రా మున్సిపల్ పరిధిలోని డా. ఏఎస్ రావునగర్ రాధిక బస్‌స్టాప్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సంప్రీతి తెలుగు కిచెన్' ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక ప్రజలు, నాయకుల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తెలుగు సంప్రదాయ భోజన సంస్కృతిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నేటి బిజీ జీవనశైలిలో కుటుంబంతో కలిసి ప్రశాంతంగా భోజనం చేయగలిగే వాతావరణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని సరసమైన ధరలకు అందిస్తామని యాజమాన్యం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.ఇలాంటి ఫ్యామిలీ రెస్టారెంట్లు ప్రాంత అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక చైతన్యం పెరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్, ఎన్‌వీఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మహిపాల్ రెడ్డి, కొత్త రామారావు తదితర ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు. వారు రెస్టారెంట్‌ను పరిశీలించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.రెస్టారెంట్ యాజమాన్యాన్ని అభినందించిన అతిథులు, సంప్రీతి తెలుగు కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను స్థానికులకు ఆదరణ పొందుతూ వ్యాపారపరంగా విజయవంతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# ఘనంగా తేజ ఒకేషనల్ & పారామెడికల్ కళాశాల వార్షికోత్సవం!






ముఖ్య అతిథిగా కూసంపుడి మధుసూదనరావు

**సత్తుపల్లి, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక పట్టణంలో ఉన్న తేజ ఒకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాలలో ఆరవ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ కూసంపుడి మధుసూదనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధిగా కూసంపుడి మధుసూదనరావు, చైర్మన్ జి. వీరారెడ్డి, డైరెక్టర్లు జి. శ్రీనివాసరావు, జి. శ్రీవాణి, తేజ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రభాకరరావు, గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. సుబ్బారావు, కాకతీయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ బి. గౌతమి, డైరెక్టర్ పి. ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మధుసూదనరావు మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తును ముందుగానే నిర్ణయించుకొని వృత్తి విద్య కోర్సుల్లో చేరడం అభినందనీయమని తెలిపారు. నర్సింగ్ వృత్తి అత్యంత బాధ్యతాయుతమైనదని, నిబద్ధతతో పనిచేసినప్పుడే రోగులకు నాణ్యమైన సేవ అందించగలమన్నారు. నర్సులు రోగులకు ప్రత్యక్ష దైవాల్లాంటివారని, వృత్తిలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా రోగుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. కాబట్టి మరింత ప్రావీణ్యత సాధించి, సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని పిలుపునిచ్చారు. చైర్మన్ జి. వీరారెడ్డి మాట్లాడుతూ, సమాజాభివృద్ధికి నర్సుల సేవలు అత్యంత అవసరమని అన్నారు. డైరెక్టర్ పి. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, నర్సులు ధరించే తెల్ల కోటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, తెలుపు శాంతి, సమాధానానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి నర్సు ప్రశాంత మనసుతో సేవలు అందించాలని కోరారు. డైరెక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు సభను ఉత్సాహంగా నింపాయి.

# కిలారు మనోహర్ ను అభినందించిన మల్లు నందిని



మధిర క్యాంపు కార్యాలయంలో కలిసిన నూతన పాలక వర్గం.

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** చింతకాని మండల కేంద్రం లోని గ్రామ పంచాయితీ కి నూతనంగా ఎన్నికైనా పాలక వర్గం శనివారం నాడు మధిర క్యాంపు కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసిన చింతకాని సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్ బాబు మరియు ఉప సర్పంచ్ కోల ఉమ రాణి మరియు వార్డు సభ్యులు.మల్లు నందిని విక్రమార్క నూతనంగా ఎన్నికైన పాలక వర్గం సభ్యులని శాలుతో సన్మానించి అభినందించి మాట్లాడుతూ చింతకాని మండల కేంద్ర గ్రామ పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలుగా సాయ సహకారాలు అందిస్తామని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీ తో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవడం వల్ల చింతకాని లో పార్టీ ఎదుగు దాలకు మంచి వాతావరం ఏర్పడింది అని కిలారు మనోహర్ బాబు కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కిలారు బాబూరావు,కోల ఉమ రాణి నాగేశ్వరరావు,షేక్ రహ్మతుల్లా,గంధసిరి లలిత,వేముల కొండలరావు,పొనుగోటి బాబు,మాతంగి నాగరాజు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



జోనల్ కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**చిల్కానగర్, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు.ముఖ్యంగా శివాలయం వెనుక ఇమామ్ గల్లీలో స్ట్రాం వాటర్ డ్రైనేస్‌తో పాటు సీసీ రోడ్ల నిర్మాణం, చిల్కానగర్ మల్ల మైసమ్మ ఆలయం పక్క వీధిలోని సుభద్ర, సత్యవతి గల్లీల్లో అలాగే నాగదేవత ఎదురు ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.
అలాగే ప్రశాంత్ నగర్ రోడ్ నెంబర్ 1, 2లో సీసీ రోడ్లు, కళ్యాణపురి మర్రిచెట్టు దగ్గర నుండి కళ్యాణపురి పార్క్ వరకు సీసీ రోడ్డు, బీరప్ప గడ్డ రామాలయం ప్రాంతం, లైబ్రరీ ఎదురు గల్లీ, లైబ్రరీ వెనుక అన్నపూర్ణ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.
అదేవిధంగా అజ్మత్ నగర్ కాలనీ, బీరప్ప గడ్డ లైబ్రరీ వెనుక ప్రాంతం, అంబేద్కర్ నగర్ బస్తీ, ఇందిరా నగర్ బస్తీ, చిల్కానగర్ గుట్టపై నవోదయ కాలనీ, మల్లికార్జున్ నగర్లలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పై పేర్కొన్న అభివృద్ధి పనులకు వీలైనంత త్వరగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# స్కూల్ తండా ఉపసర్పంచిగా మెగావత్ శిరీష ఎన్నిక



**పెద్దమందడి,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం స్కూల్ తండా గ్రామపంచాయతీలో మెగావత్ శిరీష ఉపసర్పంచిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె భర్త మెగావత్ గౌడు మాట్లాడుతూ..తమ కుటుంబం హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నప్పటికీ, అనుకోకుండా వార్డు నెంబర్ నుంచి ఉపసర్పంచిగా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ ఎన్నికలో తమపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ..ఎమ్మెల్యే మేఘా రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ తండా గ్రామానికి అవసరమైన నిధులు, మౌలిక వసతులు కల్పించి గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి



**కాప్రా, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** కాప్రా సర్కిల్ పరిధిలోని జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జమ్మిగడ్డ వాసులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జమ్మిగడ్డలో 20 వేలకుపైగా ఓటర్లు ఉండగా, దాదాపు 40 వేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ మౌలిక వసతులు, పరిపాలనా సేవలు సరైన స్థాయిలో అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జనాభా పెరుగుదలతో పాటు అభివృద్ధి అవసరాలు అధికమయ్యాయని, ప్రత్యేక డివిజన్ హోదా కల్పిస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని దీక్షకారులు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రత్యేక డివిజన్ అవసరమని పేర్కొన్నారు.ఈ రిలే నిరాహార దీక్షలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను వినిపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని వారు కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# డ్రోన్ ద్వారా బందోబస్త్ పర్యవేక్షణ

**పోలీసు అధికారులకు సూచనలు చేసిన రాచకొండ సీపీ సుధీర్ బాబు**

**ఉప్పల్, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం పరిసరాల్లో కొనసాగుతున్న బందోబస్తు ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు అత్యాధునిక డ్రోన్ సాంకేతికత ద్వారా పర్యవేక్షించారు. కమాండ్ & కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్ డ్రోన్ ఫీడ్‌లను పరిశీలిస్తూ, ఫీల్డ్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు సీపీ వ్యక్తిగతంగా సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

డ్రోన్‌ల ద్వారా లైవ్ ఏరియల్ నిఘా నిర్వహిస్తూ, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాలు, సున్నితమైన ప్రదేశాలు, ప్రవేశ -నిష్క్రమణ మార్గాలను నిరంతరం స్కాన్ చేశారు. రియల్ టైమ్ దృశ్యాల ఆధారంగా సమర్థవంతమైన జనసమూహ నిర్వహణకు అవసరమైన దిశానిర్దేశాలను ఫీల్డ్ అధికారులకు వెంటనే అందించారు. ప్రజలు తమ గమ్యస్థానాలకు సజావుగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా రద్దీ లేదా ప్రమాదకర పరిస్థితులు తలెత్తితే తక్షణమే స్పందించాలని సీపీ సూచించారు.

ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నలాజికల్ ఫ్యూజన్ సెంటర్ 24 గంటలూ పనిచేస్తోందని సీపీ తెలిపారు. ఈ వ్యవస్థలో డ్రోన్ ఫీడ్‌లతో పాటు మొత్తం 375 నిఘా కెమెరాలను అనుసంధానం చేసి, జనసమూహ కదలికలు, ప్రవేశ-నిష్క్రమణ పాయింట్లు మరియు సున్నిత ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.

అధునాతన పర్యవేక్షణ సాంకేతికత సహాయంతో లైవ్ ఫీడ్‌లను నిరంతరం విశ్లేషిస్తూ, ప్రభావవంతమైన బందోబస్త్ నిర్వహణ కోసం అవసరమైన కార్యాచరణ సమాచారాన్ని సంబంధిత విభాగాలకు మరియు ఫీల్డ్ అధికారులకు తక్షణమే పంపిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.






# నత్తనడకన ఎల్కతుర్తి చౌరస్తా మెయిన్ రోడ్డు పనులు

**ఎల్కతుర్తి, డిసెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చౌరస్తా మెయిన్ రోడ్డులో చేపడుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. రోడ్డును తవ్వి గుంతలు, మోరీలు వేసినప్పటికీ అక్కడ ఎలాంటి బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఈ నిర్లక్ష్య రోడ్డు పనుల వల్ల రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల శనివారం చౌరస్తాకు కొద్దిదూరంలో మురుగు కాలువ కోసం తవ్విన లోతైన గుంత వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డు లేకపోవడంతో ఒక ట్రాక్టర్ అందులో పడిపోయింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగకపోయినా, ఈ ఘటన తీవ్ర ప్రమాదకర పరిస్థితిని వెలుగులోకి తెచ్చింది. ఇలాంటి సంఘటనలు గత కొద్ది రోజులుగా పలు చోట్ల చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు.



మరోవైపు రోడ్డు పనులు కొనసాగుతున్న ప్రాంతాల్లో నీరు కొట్టకపోవడంతో దుమ్ము విపరీతంగా ఎగసిపడుతోంది. దీంతో టూ వీలర్లు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించక వాహనదారులు ప్రమాదాల ముప్పును ఎదుర్కొంటున్నారు.

అధికారులు మాత్రం మూడు రోజుల మురుపంగా వాటర్ కొట్టి, ఆపై చేతులు దులుపుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేయకుండా, తాత్కాలిక చర్యలకే పరిమితం కావడంతో ప్రజలకు సమస్యలు తీరడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి, తవ్విన ప్రాంతాల్లో బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఎల్కతుర్తి ప్రజానీకం అధికారులను కోరుతోంది.

# ఖమ్మం జిల్లాకు జాతీయ గుర్తింపు

- ఏఐఎఫ్టిపి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఉల్లిబోయిన సైదులు ఎన్నిక
- తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ప్రతినిధిగా జాతీయ స్థాయిలో ఘన విజయం

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** ఖమ్మం జిల్లా టాక్స్ ప్రాక్టిషనర్లకు గర్వకారణంగా, ప్రముఖ టాక్స్ ప్రాక్టిషనర్ ఉల్లిబోయిన సైదులు ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టిషనర్స్ (ఏఐఎఫ్టిపి) లో 2026-27 కాలానికి జాతీయ కార్యవర్గ సభ్యుడు (నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ - ఎన్ ఈ సి)గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ ప్రతిష్టాత్మక పదవికి ఎన్నికైన ఏకైక వ్యక్తిగా నిలిచి, ఖమ్మం జిల్లాకు జాతీయ స్థాయిలో విశేష గౌరవాన్ని తీసుకువచ్చారు.

దేశవ్యాప్తంగా వేలాది టాక్స్ ప్రాక్టిషనర్లను ప్రతినిధ్యం వహిస్తున్న ఏఐఎఫ్టిపి వంటి ప్రతిష్టాత్మక జాతీయ సంస్థలో జాతీయ కార్యవర్గ సభ్యత్వం లభించడం అనేది అసాధారణమైన ఘనతగా వృత్తి వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఎన్నిక ద్వారా ఉల్లిబోయిన సైదులుకు వృత్తిపరమైన నైపుణ్యం, సంస్థాగత అనుభవం, నాయకత్వ ప్రతిభకు జాతీయ స్థాయిలో సంపూర్ణ గుర్తింపు లభించినట్లు భావిస్తున్నారు.

**2019లో సంఘ స్థాపన ఖమ్మం నుంచే జాతీయ ప్రయాణం**

2019 సంవత్సరంలో ఖమ్మం జిల్లా జీఎస్‌టి ప్రొఫెషనల్స్ అసోసియేషన్‌ను వ్యవస్థాపకుడిగా స్థాపించి, జిల్లా స్థాయిలో టాక్స్ ప్రాక్టిషనర్లను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత ఉల్లిబోయిన సైదులుదే. సంఘ స్థాపన అనంతరం జనరల్ సెక్రటరీగా రెండు పర్యాయాలు, వైస్ ప్రెసిడెంట్‌గా ఒకసారి బాధ్యతలు చేపట్టి, సంఘాన్ని సుస్థిరమైన మార్గంలో ముందుకు నడిపించారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ, సభ్యుల సంక్షేమం, వృత్తి పరమైన సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నారు.

**రాష్ట్రం, జోన్ స్థాయిల్లో కీలక సేవలు**

జిల్లా స్థాయికే పరిమితం కాకుండా, రాష్ట్రం మరియు జోన్ స్థాయిల్లో జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించి, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల టాక్స్ ప్రాక్టిషనర్ల సమస్యలను ఉన్నత వేదికలపై ప్రస్తావించారు. జీఎస్‌టి అమలు, చట్టపరమైన మార్పులు, ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై అనేక అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.




**జాతీయ అవార్డు సభ్యత్వ విస్తరణలో అరుదైన గుర్తింపు**

మెంబర్షిప్ డెవలప్‌మెంట్ విభాగంలో విశేష కృషి చేసినందుకు జాతీయ స్థాయి అవార్డును అందుకుని, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అనంతరం అదే విభాగానికి జాతీయ చైర్మన్‌గా నియమితులై, సభ్యత్వ విస్తరణలో గణనీయమైన పురోగతిని సాధించారు. కొత్త ప్రొఫెషనల్స్‌ను సంఘంలో చేర్చడంలో, యువతకు వృత్తి పరమైన మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**అంకితభావానికి గుర్తింపుగా జాతీయ బాధ్యత**

వృత్తి పట్ల అపారమైన అంకితభావం, నాయకత్వ సామర్థ్యం, క్రమశిక్షణతో కూడిన నిరంతర సేవలను పరిగణనలోకి తీసుకున్న ఐ ఎఫ్ టి పి జాతీయ నాయకత్వం, ఉల్లిబోయిన సైదులును 2026-27 కాలానికి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ ఎన్నిక ద్వారా తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యం లభించిందని వృత్తి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**యువతకు స్ఫూర్తి వృత్తి భవిష్యత్తుకు దిశానిర్దేశం**

ఈ నియామకం యువ టాక్స్ ప్రాక్టిషనర్లకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర టాక్స్ ప్రాక్టిషనర్ల సమస్యలను జాతీయ వేదికపై మరింత బలంగా ప్రస్తావించేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఖమ్మం జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ప్రయాణం, కష్టపడి పనిచేస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు సాధ్యమేనన్న నమ్మకాన్ని బలపరుస్తోంది.

# రాచకొండ పోలీసులను అభినందించిన డీజీపీ బి. శివధర్ రెడ్డి



**ఫుట్‌బాల్ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**హైదరాబాద్ (ఉప్పల్), డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం నిర్వహించిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ మ్యాచ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పోలీసు అధికారులు, సిబ్బందిని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి అభినందించారు.ఎలాంటి చిన్న లోటుపాట్లకు కూడా అవకాశం లేకుండా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశారని డీజీపీ ప్రశంసించారు. ఈ సందర్భంగా డీజీపీ స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.తరువాత విలేకరులతో మాట్లాడుతూ, మెస్సీ మ్యాచ్ నేపథ్యంలో భారీ భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. శనివారం ఉదయం కోల్‌కతా లో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని అక్కడ జరిగిన లోపాలను అధ్యయనం చేసి, ఉప్పల్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. అభిమానులు ఎవరూ గ్రౌండ్‌లోకి ప్రవేశించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడంలో సహకరించిన ఫుట్‌బాల్ అభిమానులకు, ముఖ్యంగా మెస్సీ అభిమానులకు డీజీపీ బి. శివధర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వీరాయిపల్లి సర్పంచ్ చిట్యాల వెంకటేష్‌కు ఎమ్మెల్యే ఘన సన్మానం



**పెద్దమందడి,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన చిట్యాల వెంకటేష్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుక్రవారం తన నివాస కార్యాలయంలో శాలువాలతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామస్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలం మరోసారి నిరూపితమైందన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని సర్పంచ్‌గా ఎన్నికైన చిట్యాల వెంకటేష్ గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.గ్రామాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేసిన కార్యకర్తల పాత్ర అభినందనీయమని పేర్కొన్న ఆయన, సమిష్టి కృషితో వీరాయిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేయండి



**సిపిఐ జాతీయ నాయకులు వువ్వాడ నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. చింతకాని మండలంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ సర్పంచ్ లు శనివారం సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావును ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో కలిసి ఆశీస్సులు పొందారు. చిన్నమండవ, నాగిలిగొండ, నేరడ, రాఘవాపురం, బస్వాపురం సర్పంచ్లు పర్చా రామచంద్రరావు, ఏవూరి పద్మ, దూసరి నేతాజీ, కాంపల్లి కోటమ్మ, ఆవుల నర్సింహారావు లు పువ్వాడ ను శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా వని చేస్తే ప్రజలే తిరిగి మనల్ని గెలిపిస్తారని అభివృద్దే ఎజెండాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొండవర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, రాసాల మోహన్ రావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు మార్గం శ్రీను, అబ్బూరి మహేష్ నాయకులు వదిమల వెంకటనర్సయ్య, కొల్లి రవి, బొడ్డు కొండలరావు, అమర్లపుడి వెంకన్న, దొబ్బల కోటేశ్వరరావు, తుపాకుల సైదులు, షేక్ దస్తగిరి, జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర రెడ్డికి ఎమ్మెల్యే ఘన సన్మానం



**పెద్దమందడి,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శనివారం అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తన నివాస కార్యాలయంలో సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర రెడ్డితో పాటు ఉప సర్పంచ్ బాబు నాయక్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామస్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని పేర్కొన్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన గౌని మాధవి వెంకటేశ్వర రెడ్డి గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలులో ముందుండాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమర్థవంతమైన పాలన అందించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అలాగే అమ్మపల్లి గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా టీపీఎస్‌కే రచనలు గొడుగు యాదగిరిరావు



**ఏ ఎస్ రావు నగర్, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే) స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో వెలువడిన స్ఫూర్తి గ్రూపు రచనలు - పూర్తి వ్యాస సంకలనం, మేము సైతం.. వ్యాస సంకలనంతో పాటు రామ్‌శెట్టి రోశయ్య రచించిన పుస్తకాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి. ప్రసాద్‌కు శనివారం ఉదయం కమలానగర్ కార్యాలయంలో అందజేశారు.క్లాస్ బోధన నిమిత్తం కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఈ పుస్తకాలను స్ఫూర్తి గ్రూపు నాయకులు గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, కృష్ణమాచార్యులు, గిరీష్, మొహమ్మద్ తదితరులు ఆత్మీయంగా అందజేశారు.ఈ సందర్భంగా గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలమైన వర్గ సంఘంగా అభివృద్ధి చేస్తున్న బి. ప్రసాద్‌ను అభినందించారు. అలాగే అనేక ప్రజా సంఘాలకు స్ఫూర్తిదాయకంగా కృషి చేస్తున్నందుకు ప్రశంసలు తెలియజేశారు.అనంతరం బి. ప్రసాద్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో టీపీఎస్‌కే స్ఫూర్తి గ్రూపు గొప్ప మేధోపరమైన కృషి చేస్తున్నదని అన్నారు. వారి రచనలు భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలకు దోహదపడేలా ఉండాలని ఆకాంక్షించారు. స్ఫూర్తి సంబంధిత పుస్తకాలను అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసరావు, ఉమామహేశ్వర రావు, శ్రీమన్నారాయణ, గిరీష్, కృష్ణమాచార్యులు, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వం పొందిన దిండు రవీందర్

**దిండు రవీందర్‌కు అభినందనలు తెలిపిన వెల్టూర్ గ్రామస్తులు**



**పెద్దమందడి,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన న్యాయవాది దిండు రవీందర్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వం పొందడం హర్షణీయమైన విషయం.న్యాయవాద వృత్తిలో తనదైన ప్రతిభ, క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగుతున్న దిండు రవీందర్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వం పొందడం ద్వారా తన వృత్తి జీవితంలో మరో ముఖ్యమైన మైలురాయిని అధిగమించారు. ఈ సందర్భంగా వెల్టూర్ గ్రామ ప్రజలు, న్యాయవాదులు, సన్నిహితులు, మిత్రులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి చట్టపరమైన సహాయం అందించాలనే సంకల్పంతో పని చేస్తున్న దిండు రవీందర్ సేవలు మరింత విస్తరించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వం పొందడం ద్వారా ఆయన న్యాయ సేవలు మరింత ప్రభావవంతంగా కొనసాగుతాయని, యువ న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు క్రీడాస్ఫూర్తి పాటించాలి

**పెండ్యాల సుమన్**



**హన్మకొండ,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలని సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, టీఎంజేఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ సూచించారు. గెలుపు, ఓటములు ఎన్నికల ప్రక్రియలో సహజమని, ప్రజలు ఇచ్చే తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

ఒక గ్రామంలోని ప్రజలంతా ఒక కుటుంబంలా కలిసి ఉండాలని, ఎన్నికల ఫలితాల కారణంగా పగలు, శత్రుత్వాలు పెంచుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఓటమిని సహజంగా స్వీకరించి, కోపాలు పెంచుకోవడం వ్యర్థమని పేర్కొన్నారు.ఎన్నికల్లో గెలిచినా, ఓడినా అభ్యర్థులు పరస్పర సలహాలు, సూచనలను గౌరవిస్తూ ఉమ్మడిగా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఉమ్మడి నిర్ణయాలే పునాదులని స్పష్టం చేశారు.

అలాగే ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ వంటి అనైతిక చర్యలను పూర్తిగా నిలిపివేయడం మంచిదని అభిప్రాయపడ్డారు. ఎన్నికలు పూర్తయ్యాక ఫలితాల కారణంగా పగలు, కోపాలు పెంచుకోవడం మూర్ఖత్వమేనని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని పెండ్యాల సుమన్ పిలుపునిచ్చారు.

# మణిగిల్ల సర్పంచ్ పీఠం బీఆర్ఎస్ కైవసం

**16 ఓట్ల స్వల్ప మెజారిటీతో శ్రీనివాస్ గౌడ్ విజయం**



**వనపర్తి,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శివ యాదవ్‌పై 16 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొందారు.ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికల్లో మొదట ఓట్ల లెక్కింపులో స్వల్ప తేడా రావడంతో రీకౌంటింగ్ నిర్వహించగా, మళ్లీ శ్రీనివాస్ గౌడ్‌కే విజయం దక్కింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు ఆనందోత్సాహాలతో గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు.పెద్దమందడి మండలంలోని మణిగిల్ల గ్రామంపై జిల్లావ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా స్థాయి నాయకులు, బీసీ జేఏసీ నేతలు, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్యేలు తదితరులు ఏకమై తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు.చివరికి 16 ఓట్ల స్వల్ప మెజారిటీతో శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విజయం ఆయన కృషికి, పార్టీ శ్రేణుల ఐక్యతకు నిదర్శనమని గ్రామ ప్రజలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# నాలుగు గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**పెద్దమందడి,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలంలోని కన్మనూరు, బలీదు పల్లి, చిన్న మునగల్చేడు, పెద్దమునగల్చేడు గ్రామాలను అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హామీ ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండో విడతలో నిర్వహించనున్న సర్పంచ్ ఎన్నికలను పురస్కరించుకుని శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల తరఫున ఈ నాలుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులు, వార్డు సభ్యులుగా అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలోని నిరుపేదలందరికీ ఇందిర ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రాబోయే మూడు సంవత్సరాలతో పాటు తదుపరి పది సంవత్సరాలు కలిపి మొత్తం 13 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పొరపాటున ఇతర పార్టీకి చెందిన వారు గెలిస్తే గ్రామాల అభివృద్ధి నిలిచిపోతుందని, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరినీ సర్పంచులు, వార్డు సభ్యులుగా గెలిపిస్తే ఈ నాలుగు గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మణిగిల్ల సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన మాజీ మంత్రి



**పెద్దమందడి, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మద్దతుదారు శివ యాదవ్‌పై 16 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు.ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో కాంగ్రెస్ మద్దతుదారు ఓటమి పాలవ్వగా, శ్రీనివాస్ గౌడ్ గెలుపుతో బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ గ్రామంలో సంబరాలు నిర్వహించారు.అనంతరం వారు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం పార్టీ శ్రేణుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అలాగే గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గోపాల్పూర్ గ్రామ సర్పంచ్ కర్రె లక్ష్మికి ఘనంగా సీపీఐ సన్మానం




**ఎల్కతుర్తి, డిసెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండలంలోని గోపాల్‌పూర్ గ్రామ సర్పంచిగా సీపీఐ నుంచి ఎన్నికైన కర్రె లక్ష్మి బిక్షపతిని సీపీఐ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన కర్రె లక్ష్మి బిక్షపతికి శాలువా, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో సర్పంచి ముందుండాలని, గోపాల్‌పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ బాష్ మియా, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, గన్నారపు రమేష్, మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం, మంచాల రమాదేవి, నేదునూరి రాజమౌళి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, నాయకులు గుంటి రాజేందర్, యాళ్ల సంజీవ్, అలువాల రాజు, పి. రాము, వై. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం ఎరుకల బస్తీలో రోడ్డు సమస్యపై కార్పొరేటర్ కు వినతి పత్రం



**రంజాన్ లోపే సిమెంట్ రోడ్డు వేస్తామని కార్పొరేటర్ హామీ**

**నాచారం, డిసెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** నాచారం ఎరుకల బస్తీలోని మసీదు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, వచ్చే రంజాన్ పండుగలోపల సిమెంట్ రోడ్డు వేయాలని జామియా మసీదు నూతన అధ్యక్షులు సయ్యద్ సయీద్ నాచారం డివిజన్ కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తూ మసీదు రోడ్డులో సిమెంట్ రోడ్డు పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ జమీల్ అహ్మద్, సయ్యద్ తాహెర్, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ యూసుఫ్, షేక్ మహబూబ్, మహమ్మద్ కామిల్, సయ్యద్ లతీఫ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## కొత్త ఖాతాల ఓపెనింగ్ బంద్ బ్యాంకుల షాకింగ్ నిర్ణయం




దేశంలో ఇటీవలి కాలంలో మ్యూల్ అకౌంట్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ప్రధాన బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. పెరుగుతున్న మోసాలను అరికట్టే చర్యలలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులు తమ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ పక్రియను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా అకౌంట్ ఓపెనింగ్ నిబంధనలను కఠినతరం చేసినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. మ్యూల్ అకౌంట్ అనేది మోసగాళ్లు ఇతరుల ఖాతాలను ఉపయోగించి అక్రమంగా సంపాదించిన డబ్బును ఒకచోటి నుంచి మరొక చోటికి తరలించే పక్రియ. సైబర్ నేరగాళ్లు అమాయకులను లేదా ఆర్థికంగా అవసరమున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, వారి పేరు మీద బ్యాంక్ ఖాతాలను తెరిపిస్తారు. ఈ ఖాతాల ద్వారానే మోసాలకు సంబంధించిన డబ్బు లావాదేవీలు జరిపిస్తారు. దీనివల్ల అసలు మోసగాళ్లను గుర్తించడం కష్టమవుతుంది. ఈ మ్యూల్ అకౌంట్ కార్యకలాపాలు ఎక్కువగా వీడియో కేవైసీ, డిజిటల్ అకౌంట్ ఓపెనింగ్ పక్రియల ద్వారానే జరుగుతున్నాయని బ్యాంకులు గుర్తించాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రధాన బ్యాంకులు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో ప్రధానంగా డిజిటల్ ఆన్‌బోర్డింగ్ పక్రియను తాత్కాలికంహో నిలిపివేశాయి. కొత్తగా పొదుపు ఖాతాలు, ముఖ్యంగా జీరోబ్యాలెన్స్ లేదా బేసిక్ సేవింగ్స్ ఖాతాలను పూర్తిగా డిజిటల్‌గా తెరవడాన్ని బ్యాంకులు తాత్కాలికంగా ఆపేశాయి. డిజిటల్‌గా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వినియోగదారులు ఖాతాను యాక్టివేట్ చేయడానికి భౌతికంగా బ్రాంచ్‌ను సందర్శించడం లేదా బ్యాంక్ అధికారి తనిఖీని పూర్తి చేయడం తప్పనిసరి చేశాయి. చిన్న మొత్తంలో బ్యాలెన్స్ ఉండే ఖాతాలకు మరింత కఠినమైన ధృవీకరణ, నిఘాను అమలు చేస్తున్నాయి. అయితే ఈ చర్యల కారణంగా కొత్త ఖాతా తెరవడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు ఆలస్యం జరుగుతోంది. గతంలో కొన్ని నిమిషాల్లో పూర్తయ్యే పక్రియ ఇప్పుడు పూర్తి కావడానికి 15 రోజుల వరకు సమయం పడుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ మ్యూల్ ఖాతాలను అరికట్టేందుకే డిజిటల్ ఆన్ బోర్డింగ్ పక్రియను తాత్కాలికంగా ఆపేస్తున్నట్లు ఆయా బ్యాంకులు చెబుతున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా ఈ మ్యూల్ అకౌంట్ల సమస్యను తీవ్రంగా పరిగణించింది. డిజిటల్ లావాదేవీల వృద్ధికి అనుగుణంగా, ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉందని ఆర్‌బీఐ బ్యాంకర్లకు స్పష్టం చేసింది. తప్పుడు ఖాతాలు తెరవడం ద్వారా జరిగే మోసాలను అరికట్టడానికి, బ్యాంకులు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలను పటిష్టం చేయాలని, ముఖ్యంగా ఆన్‌లైన్ కేవైసీ పక్రియను మరింత సురక్షితం చేయాలని సూచించింది. బ్యాంకులు తీసుకున్న ఈ తాత్కాలిక చర్యలు వినియోగదారులకు కొంత అసౌకర్యాన్ని కలిగించినప్పటికీ, ఇది మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ భద్రతకు మరియు నేరాల నియంత్రణకు అవసరమైన అడుగుగా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# రాజీ ఎరుగని విప్లవ యోధుడు



భారత దేశంలో ప్రముఖ కమ్యూనిస్టు నేతల్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరు. విద్యార్థి సంఘం నేతగా ప్రారంభమైన ఆయన రాజ కీయ ప్రస్థానంలో తొలుత కాంగ్రెస్‌లోనే ఓనమాలు దిద్దుకున్నారు. అనంతరం కమ్యూనిస్టు భావాలు ఆకర్షించడంతో సీపీఐలో చేరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అనంతరం సీపీఎం ఆవిర్భా వంలో కీలక పాత్ర పోషించారు. ఆ క్రమంలో ఆయన అంతర్జాతీయ స్థాయి కమ్యూనిస్టు నేతలైన స్టాలిన్, మాలటోవ్, సుస్లోవ్, మాలెంకోవ్‌లతో చర్చలు జరిపారు. అలాగే చైనా కమ్యూనిస్టు దిగ్గజాలు మావోసేటుంగ్, చౌఎన్‌లై తోనూ పున్నయ్య సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. 1952 నుంచి 1966 వరకు రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. కార్ల్‌మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి, జీవితాంతం రాజీ ఎరగని పోరాట యోధునిగా నిలిచి పోయారు. కామ్రేడ్ బసవ పున్నయ్య రేపల్లె మండం తూర్పుపాలెం లోని భూస్వామ్య కుటుంబంలో 1914 డిసెంబరు 14న జన్మించారు. తల్లిదండ్రులు చారుమతి, అప్పయ్య. భార్య జగదాంబ. ప్రారంభంలో సాంప్రదాయ విద్య, అనంతరం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివి, బందరు నోబుల్ కళాశాలో ఇంటర్మీ డియట్, గుంటూరు ఎ.సి. కాలేజీలో బి.ఎ.పూర్తి చేశారు. 1930లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన నాటి తరం నేతలతో కలిసి పనిచేసి అనుభవాలను పంచుకున్నారు. ఆనాడు కాంగ్రెస్ నాయకత్వం ఉద్యమాన్ని తాత్కాలికంగా రద్దు చేయటంతో అసంతృప్తి చెంది బసవ పున్నయ్య ప్రజల సమస్యలు సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే పరిష్కారం కాగవన్న విశ్వాసంతో 1934 35లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. గుంటూరులో జరిగిన విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించి, సహ విద్యార్థులైన వై.వి.కృష్ణారావు, మాద నారాయణ స్వామి, మోటూరు హనుమంత రావు, లావు బాగంగాధర రావుతో కసి రాష్ట్రంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, 1938లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా, అదే సమ యంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా పని చేశారు. 1940లో గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా బాధ్యతను స్వీకరించారు. 1943లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుగా ఎన్నికైనారు.1948లో కలకత్తాలో జరిగిన సి.పి.ఐ. ద్వితీయ మహాసభలో కేంద్ర కమిటికి ఎన్నికయ్యారు. 1964లో పార్టీ చీలిన తరువాత సి.పి.ఐ.(ఎం) పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆ స్థానంలో నాలుగు దశాబ్దాల పాటు తుదిశ్వాస విడిచే వరకూ కొనసాగారు. మార్క్సిజం లెనినిజంకు చివరి వరకు కట్టుబడి ఉండి పీడిత ప్రజ విముక్తి కోసం విశిష్టమైన సేవందించారు. నిర్థిష్ట పరిస్థితుల్లో నిర్దిష్ట విశ్లేషణను చేయగలిగిన మార్క్సిజం లెనినిజం అనే సజీవ సిద్ధాంత వ్యాప్తికి, భారతదేశ ప్రజ విముక్తికి గణనీయమైన సేవలం దించారు. తెలంగాణ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులో కామ్రేడ్ మాకినేని ఒకరు. తెంగాణా సాయుధ పోరాటంలో కామ్రేడ్స్ సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు మొదల్కైన ప్రముఖులతో పాటు కీలక పాత్రను పున్నయ్య పోషించారు. తెలంగాణ పోరాట నిర్వహణకు అవసరమైన నిధుల సమీకరణ, ఆయుధాల కోనుగోలు, చేరవేతలో ప్రధాన భాధ్యత బసవ పున్నయ్యదే. సాయుధ పోరాటాన్ని విరమించి విప్లవ మార్గాన్ని చేపట్టటంలో సుందరయ్యతో పాటు బసవ పున్నయ్య సృజనాత్మక పాత్ర నిర్వహించారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగణ్యుల్కైన నాయకులో ఒకరుగా ఎదిగారు.రహస్య జీవనం సాగించిన సందర్భం, ప్రభుత్వం దమన కాండకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన అనుభవాల సాయంతో భారత దేశంలో విప్లవ సాధనకు అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తుగడపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చర్చను ప్రారంభించిన వారిలో ఒకరిగా, సిపిఎం విప్లవకర వ్యూహ్యాన్ని చేపట్టడంలో కామ్రేడ్ బసవ పున్నయ్య కీలక పాత్రధారి. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత పరంగా తీవ్రస్థాయిలో చర్చ సాగిన కాలంలో ఈ అంశంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో చర్చ జరిపే బాధ్యతను పార్టీ కేంద్రకమిటీ కామ్రేడ్ మాకినేనికి అప్పగించింది. మాస్కోలో 1957లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభలకు వెళ్ళిన సి.పి.ఐ. ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు. నాడు దేశంలోనూ, అంతర్జాతీయం గానూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యపై మావోసేటుంగ్ తోనూ, లీషావ్‌చి నాయకత్వంలో వచ్చిన చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతోనూ చర్చజరిపే అవకాశం కామ్రేడ్ ఆయనకు లభించింది. శాస్త్రీయమైన, విప్లవకర మార్క్సిజం లెనినిజం సిద్ధాతం పట్ల నిబద్ధతతో కూడిన దేశభక్తి ప్రపూ ర్ణుడు బసవ పున్నయ్య.భారత విప్లవ మార్గానికి స్వతంత్ర వ్యూహాలను, ఎత్తు గడలను అన్వేషించి ప్రజలకు విప్లవ మార్గాన్ని సూచిం చారు. విప్లవ సాధనకు వ్యూహాన్ని రూపొందించే వారు. పీడిత ప్రజల విముక్తి కోసం సైద్ధాంతికంగా, ఆచర ణాత్మకంగా గణనీయమైన కృషి చేస్తూనే పార్లమెంటేరియన్ గానూ రాణించారు. రాజ్యసభ సభ్యుడిగా 1952 నుంచి 1966 వరకు 14 ఏళ్లు కొనసాగారు. బసవ పున్నయ్య ఆరేళ్ల పాటు అజ్ఞాత వాసం సాగించారు. చైనా భారత్ యుద్ధం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను రెండుసార్లు జైల్లో పెట్టింది . చైనా భారత దేశాల మధ్య వివాదాన్ని సంప్రదింపులు, చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించు కోవాలని, ఘర్షణ ద్వారా కాదని నొక్కి చెప్పారు. సి.పి.ఐ.(ఎం) ఆవిర్భావం నాటి నుంచి చని పోయే వరకూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుగా పనిచేసిన కామ్రేడ్ మాకినేని పూర్వపు సోషలిస్టు దేశాల్లో సంభవించిన మార్పుకు సంబంధించి చేసిన సిద్ధాంత పరమైన సూత్రీకరణల్లో క్రీయాశీక పాత్ర నిర్వహించారు. 1990లో సోవియట్ యూనియన్ కుప్ప కూలి, సోషలిష్టు సిద్ధాంతం పైనే దాడి కేంద్రీకరించబడినా సడలని కమ్యునిస్టు విశ్వాసాన్ని నిలిపిన ధీరుడు బసవ పున్నయ్య. సి.పి.ఐ.(ఎం) అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ ఎడిటర్‌గా ఆయన 14 ఏళ్లు పనిచేశారు. సి.పి.ఐ.(ఎం) అభివృద్ధికి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి వయసుతో నిమిత్తం లేకుండా అవిశ్రాంతంగా కృషిచేశారు. మాకినేని నిరంతరం చదివేవారు, విస్తృతంగా రాసే వారు. కార్యకర్తలు, ఢిల్లీ కార్యాలయం సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేసేవారు. అందుకే ఆయన్ను అందరూ ఎంతో అభిమానించేవారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలు సైద్ధాంతిక, వ్యక్తిగత సమస్యపై చర్చించేందుకు అయన అందరికీఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారు. బసవ పున్నయ్య గొప్ప ఉపన్యాసకులు. సునిశితమైన రచయితగా అనేక సిద్ధాంత పత్రాలను రచించారు. ఆయనలో మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాత పరిజ్ఞానంతో పాటు అంతర్జా తీయత, దేశభక్తి, తెలుగు జాతీయత కలగలిపి ఉండేవి. విప్ల వోద్యమం కోసం కామ్రేడ్స్ సుంద రయ్య, రాజేశ్వరరావు మున్నగు వారితో సహా, తమ వ్యక్తిగత ఆస్తులను అమ్మి పార్టీకి ఇచ్చినవారిలో కామ్రేడ్ బసవ పున్నయ్య ఒకరు. కామ్రేడ్ బసవ పున్నయ్య ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాయంలో పార్టీ పనిలో ఉంటూనే 1992 ఏప్రిల్ 12వ తేదీన మరణించారు.

# ‘ఉపాధి’ ఉసురు తీస్తున్న బిజెపి



స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది. గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అభివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు.

2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచి నీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే %% ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది.

యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది. గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి. ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది.

ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదుబీ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఎ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

## నవంబర్‌లో 0.71 శాతానికి పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం

దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం గత నెల స్వల్పంగా పెరిగింది. అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో 0.25 శాతం కనిష్టానికి చేరిన వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ (సీపీఐ) ద్రవ్యోల్బణం నవంబర్‌లో 0.71 శాతానికి చేరింది. కూరగాయలు, ఇంధన ధరలు పెరగడమే ఇందుకు కారణమని శుక్రవారం కేంద్ర గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) డేటాను విడుదల చేసింది. కూరగాయలతో పాటు ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాల ధరలు కూడా ప్రభావితం చేశాయి. అయినప్పటికీ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉండటం ఇది వరుసగా 10వ నెల. మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణంలో అధిక భాగం కలిగిన ఆహార పదార్థాల ధరలు 3.91 శాతంగా, కూరగాయల ధరలు 22.20 శాతంగా నమోదయ్యాయని గణాంకాలు తెలిపాయి. పప్పుధాన్యాలు, రవాణా, కూరగాయలు, ధాన్యాల ధరలు తగ్గడం వల్ల మొత్తంగా ఆహార, రిటైల్ ద్రవ్యోల్బణం తక్కువగా నమోదయ్యేందుకు ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ వెల్లడించింది.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం-14- డిసెంబర్ 2025




# వసూళ్లు మానుకోండి

(మొదటి పేజీ తరువాయి)



ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.



# మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

(మొదటి పేజీ తరువాయి)


ఈ నేపథ్యంలో అభిమానులంతా భారీ ఎత్తున ఇప్పటికే స్టేడియానికి చేరుకున్నారు. ఇందులో ఓ లేడీ ఫ్యాన్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత శుక్రవారమే

నాకు పెళ్లి అయింది. మెస్సి ఇక్కడికి వస్తున్నాడని తెలిసి.. పట్టరాని సంతోషంలో మునిగిపోయాం. ఈరోజు మా హనీమూన్ షెడ్యూల్ ఉంది. కానీ మెస్సిని చూడటం కోసం మా హనీమూన్ రద్దు చేసుకున్నాం. నేను, నా భర్త మెస్సిని చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ఇక్కడికి వచ్చి దాదాపు రెండు గంటలైంది. మరికొద్ది సేపట్లో మెస్సిని చూడబోతున్నాం. ఇది జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అవకాశం. హనీమూన్‌కి ఎప్పుడైనా వెళ్లొచ్చు.. అందుకే మెస్సిని చూసే అవకాశాన్ని చేజార్చుకోవాలని అనుకోలేదు' అని ఓ మహిళ మెస్సిపై తన అభిమానాన్ని వివరించింది. చాలా మంది అభిమానులు మెస్సిన చూడటం కోసం ఎంతో ఆసక్తిగా, ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరు తమ అభిమానాన్ని ఒక్కో రకంగా వెల్లడిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

- ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

హైదరాబాద్,డిసెంబరు13 (తెలంగాణ ముచ్చట్లు):



హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిరది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడిరది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

(మొదటి పేజీ తరువాయి)




మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు.

విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్‌ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.







# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

- ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

హైదరాబాద్,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):



ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖడ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం`బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.2026`2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్`కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక`కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై`ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్`2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు`రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క`సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

# చాంద్రాయణగుట్టలో దారుణం

**బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య**


హైదరాబాద్,డిసెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు



# వేర్వేరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

(మొదటి పేజీ తరువాయి)



నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే ఆస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేడు యూపి బిజెపి అధ్యక్ష ఎన్నిక

- కేంద్రమంత్రి పంకజ్ చౌదరి ఏకగ్రీవమయ్యే ఛాన్స్



ఉత్తరప్రదేశ్ బిజెపి అధ్యక్షపదవికి ఆదివారం ఎన్నిక జరుగనుంది. అయితే ఈ ఎన్నికలో రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఆయన వెంట ఉన్నారు.ఆదివారం రోజు ఓటింగ్ జరుగుతుంది. ఆ తర్వాత కొత్త రాష్ట్ర అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు. అయితే పంకజ్ చౌదరి తప్ప మరెవరూ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఓటింగ్ జరిగే అవకాశం చాలా తక్కువ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడానికి ఆయన ఢల్లీనుంచి లక్నోకు వచ్చినప్పుడు ఆయనకు సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీలందరినీ లక్నోకు పిలిపించామని, వాళ్లతో పాటు తాను కూడా వెళ్తున్నానని ఆయన చెప్పారు. యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గురించి అడిగినప్పుడు, అలాంటిదేమీ లేదని, తాను కేవలం సమావేశానికి వెళ్తున్నానని అన్నారు. అలాగే పార్టీ హైకమాండ్ తనకు ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తానని చెప్పారు. ఆ సమయంలో ఆయనతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యూపీ ఎన్నికల పరిశీలకుడు వినోద్ తవ్డే కూడా ఉన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్, పంకజ్ చౌదరి ఇద్దరూ కూడా గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందినవారు. పంకజ్ చౌదరి తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ నుంచి ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని కౌన్సిలర్‌గా ప్రారంభించి, గోరఖ్‌పూర్ డిప్యూటీ మేయర్‌గా, ఆపై 1991లో తొలిసారి పార్లమెంటు సభ్యుడయ్యారు. యోగి ఆదిత్యనాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి కూడా ఈ ప్రాంత రాజకీయాల్లో పంకజ్ చౌదరి ఆయనకు ప్రత్యర్థిగా ఉన్నారు. పంకజ్ చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎదగడం ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో యోగి అధికారానికి కళ్లెం వేయడంగా భావిస్తున్నారు. పంకజ్ చౌదరిని బీజేపీ కేంద్ర నాయకత్వానికి ప్రతినిధిగా పలువురు రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఇలా నిల్వ చేస్తే నిమ్మకాయలు ఫ్రెష్‌గా ఉంటాయి



వంటగదిలో తరచూ ఉపయోగించే వాటిల్లో నిమ్మ ఒకటి. వంట నుంచి చర్మ సంరక్షణ, ఇంటి శుభ్రపరచడం వరకు ప్రతిదానిలోనూ నిమ్మ రసం విస్తృతంగా ఉపయోగిస్తుంటాం. అందుకే చాలా మంది ఒకటి లేదా రెండు నిమ్మకాయలను కొనడానికి బదులుగా వాటిని పెద్ద పరిమాణంలో కొని ఇంట్లో నిల్వ చేస్తుంటారు. వంటగదిలో తరచూ ఉపయోగించే వాటిల్లో నిమ్మ ఒకటి. వంట నుంచి చర్మ సంరక్షణ, ఇంటి శుభ్రపరచడం వరకు ప్రతిదానిలోనూ నిమ్మ రసం విస్తృతంగా ఉపయోగిస్తుంటాం. అందుకే చాలా మంది ఒకటి లేదా రెండు నిమ్మకాయలను కొనడానికి బదులుగా వాటిని పెద్ద పరిమాణంలో కొని ఇంట్లో నిల్వ చేస్తుంటారు. కానీ మార్కెట్లో కొన్న నిమ్మకాయలు రెండు రోజుల్లోనే ఎండిపోతాయి. వాటి రంగు గోధుమ రంగులోకి మారుతుంది. మీరు కూడా అదే సమస్యను ఎదుర్కొంటున్నారా? అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా నిమ్మకాయలను చాలా కాలం ఫ్రెష్‌గా ఉంచవచ్చు. నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచుకోవాలంటే ముందుగా మార్కెట్ నుంచి సరైన నిమ్మకాయను కొనాలి. నిమ్మకాయ చాలా గట్టిగా ఉంటే, దానిని కొనకండి. కొంచెం మెత్తగా ఉండే నిమ్మకాయను ఎంచుకోవాలి. అలాగే తాజా నిమ్మకాయ మంచి వాసన వస్తుంది. నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచడానికి వాటిని నేరుగా రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవద్దు. నిమ్మకాయలను బాగా కడిగి శుభ్రం చేయాలి. ఇప్పుడు ఒక గాజు సీసాలో నీటితో నింపి, నిమ్మకాయలను అందులో ఉంచి గాజు సీసా మూత గట్టిగా పెట్టి మూసివేసి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయాలి. మీరు ఈ టిప్స్ పాటిస్తే నిమ్మకాయలు త్వరగా చెడిపోకుండా తాజాగా ఉంచవచ్చు. ఇదే విధంగా నిమ్మరసాన్ని కూడా రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవచ్చు. మీకు రిఫ్రిజిరేటర్ లేకపోయినా పర్వాలేదు. నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచేలా నిల్వ చేయవచ్చు. ఇందుకోసం, మొదట నిమ్మకాయను కడిగి, శుభ్రం తుడిచి, ఆపై నిమ్మకాయ ఉపరితలంపై తేలికగా నూనె రాయాలి. ఆవాల నూనె లేదా నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆ తరువాత, నిమ్మకాయలను ఒక్కొక్కటిగా టిష్యూ పేపర్‌లో చుట్టి చల్లని ప్రదేశంలో ఒక కంటైనర్‌లో ఉంచండి. ఈ విధంగా చేయడం వల్ల నిమ్మ పండ్లు చాలా కాలం పాటు తాజాగా, జ్యుసిగా ఉంటాయి.

# ఈ ఆహారాలు తింటే బట్టతల గ్యారెంటీ!



నేటి రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య జుట్టు రాలడం. అధిక నూనె, రసాయన షాంపూల వాడకం, ఒత్తిడి, పేలవమైన జీవనశైలి ఇవన్నీ ఈ సమస్యకు ప్రధాన కారణాలు. దీనితో పాటు తీసుకునే ఆహారం కూడా జుట్టు రాలడానికి ఒక కారణం. విటమిన్ డి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. దీని లోపం తల దురద, జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఈ లోపాన్ని అధిగమించడానికి మీరు సప్లిమెంట్లను తీసుకోవాల్సి ఉంటుంది. నేటి రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య జుట్టు రాలడం. అధిక నూనె, రసాయన షాంపూల వాడకం, ఒత్తిడి, పేలవమైన జీవనశైలి ఇవన్నీ ఈ సమస్యకు ప్రధాన కారణాలు. దీనితో పాటు తీసుకునే ఆహారం కూడా జుట్టు రాలడానికి ఒక కారణం. అవును.. కొన్ని ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవడం వల్ల జుట్టు మూలాలు బలహీనపడి జుట్టు రాలడం సమస్య పెరుగుతుంది. జుట్టు రాలడానికి చక్కెర ఎక్కువగా తీసుకోవడం కూడా ఒక కారణం. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది శరీరంలో ఇన్సులిన్, ఆండ్రోజెన్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. ఈ హార్మోన్లు జుట్టు కుదుళ్లను కుదించుతాయి. ఇది జుట్టు రాలడానికి, జుట్టు పెరుగుదలను కుదిస్తుంది. ఫాస్ట్ ఫుడ్, వేయించిన ఆహారాలలో అధిక మొత్తంలో అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి జుట్టును బలహీనపరుస్తాయి. జుట్టు రాలే ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవ్వడమే కాకుండా తల చర్మం కూడా బలహీనపడుతుంది. దీనివల్ల జుట్టు మూలాలు బలహీనపడి జుట్టు రాలడం జరుగుతుంది. ఆల్కహాల్ డీహైడ్రేషన్‌ను పెంచుతుంది. శరీరంలో జింక్, ఇతర ముఖ్యమైన పోషకాల తగ్గుదలకు దారితీస్తుంది. జింక్ లోపం జుట్టు పెరుగుదలను అడ్డుకుంటుంది. జుట్టు రాలడాన్ని పెంచుతుంది. కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ కూడా వస్తుంది. దీని వల్ల తల చర్మం పొడిబారిపోతుంది. జుట్టు పెరుగుదలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

# చలికి చేతి వేళ్లు నీలం రంగులోకి మారుతున్నాయా?

3శీతాకాలం సమీపిస్తున్న కొద్దీ, చాలా మంది వేళ్లు అకస్మాత్తుగా తెలుపు, నీలం లేదా ఊదా రంగులోకి మారుతాయి. దీంతో పాటు జలదరింపు, నొప్పి, వాపు వస్తుంది. తరచుగా దీనిని సాధారణ జలుబుగా కొట్టిపారేస్తారు. కానీ ఇది రేనాడ్స్ సిండ్రోమ్ సంకేతం కావచ్చంటున్నారు వైద్య నిపుణులు. ఈ సమస్య ముఖ్యంగా 40 ఏళ్లలోపు మహిళల్లో సర్వసాధారణంగా కనిపిస్తుందంటున్నారు. శీతాకాలం సమీపిస్తున్న కొద్దీ, చాలా మంది వేళ్లు అకస్మాత్తుగా తెలుపు, నీలం లేదా ఊదా రంగులోకి మారుతాయి. దీంతో పాటు జలదరింపు, నొప్పి, వాపు వస్తుంది. తరచుగా దీనిని సాధారణ జలుబుగా కొట్టిపారేస్తారు. కానీ ఇది రేనాడ్స్ సిండ్రోమ్ సంకేతం కావచ్చంటున్నారు వైద్య నిపుణులు. ఈ సమస్య ముఖ్యంగా 40 ఏళ్లలోపు మహిళల్లో సర్వసాధారణంగా కనిపిస్తుందంటున్నారు. ముఖ్యంగా వేడి, చల్లటి నీటిని ప్రత్యామ్నాయంగా తాగేవారిలో లేదా చల్లని వాతావరణంలో ఎక్కువసేపు గడిపేవారిలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. రేనాడ్స్ సిండ్రోమ్‌లో చలికి గురైనప్పుడు చేతి వేళ్లు, కాలి వేళ్లలోని ధమనులు సంకోచిస్తాయి. ఇది వేళ్లకు స్వచ్ఛమైన రక్తం, ఆక్సిజన్ సరఫరాను తగ్గిస్తుంది . ఆక్సిజన్ లేకపోవడంతో, వేళ్లు మొదట తెల్లగా, తరువాత నీలం రంగులోకి, ఆ తరువాత ఎరుపు రంగులోకి మారుతాయి. రక్త ప్రసరణ ఆగిపోయినప్పుడు, వేళ్లు తిమ్మిరి, మంట, బాధాకరంగా మారుతాయి. ఇంకా, ఇది పదేపదే జరిగితే, వేళ్లపై గాయాలు కూడా ఏర్పడతాయి. ఈ సమస్య ఆకస్మిక ఒత్తిడి వల్ల కూడా ప్రేరేపించడం జరుగుతుంది. కొంతమంది 60 నుండి 70 డిగ్రీల ఫారెన్‌హీట్ మధ్యస్థ చల్లని ఉష్ణోగ్రతలలో కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి. హోటల్, క్యాటరింగ్ పరిశ్రమలలో పని చేసే వ్యక్తులు, వైబ్రేటింగ్ సాధనాలను ఉపయోగించే కార్మికులు, తరచుగా వేడి, చల్లటి నీటితో చేతులు కడుక్కుంటారు. అలాగే ఇంటి పనులు చేసే మహిళలు నీలి వేళ్లకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. శీతాకాలంలో దాదాపు 60 శాతం మంది రోగులు ఈ పరిస్థితి లక్షణాలతో ఔట్ పేషెంట్ విభాగాలకు వస్తారు. నిర్లక్ష్యం వల్ల వేళ్లు నల్లబడటం, తీవ్రమైన సందర్భాల్లో కణజాలం దెబ్బతినడం జరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రేనాడ్స్ వ్యాధిని నివారించడానికి, చాలా చల్లటి నీటిని నివారించడానికి ప్రయత్నించండి. ఇంట్లో చెప్పులు లేకుండా నడవకుండా ఉండండి. రిఫ్రిజిరేటర్‌లో మీ చేతులను పెట్టకుండా, దాని ముందు నిలబడకుండా ఉండండి. ఇంకా, మీ చేతులకు నేరుగా డిటర్జెంట్ లేదా లాండ్రీ సబ్బును పూయకుండా ఉండండి. ఉన్ని చేతి తొడుగులు, సాక్స్



ధరించండి. పాత్రలు కడుక్కోవడానికి ఎల్లప్పుడూ రబ్బరు చేతి తొడుగులు ధరించండి. ప్రారంభంలో, రేనాడ్స్‌ను మందులతో చికిత్స చేయవచ్చు. కానీ కొన్ని సందర్భాల్లో, చేతుల ఉష్ణోగ్రత బయోఫీడ్‌బ్యాక్ పద్ధతులను ఉపయోగించి నియంత్రించడం జరుగుతుంది. మందులు ఉపశమనం కలిగించకపోతే, సమస్య తీవ్రమైతే శస్త్రచికిత్స అవసరం కావచ్చంటున్నారు వైద్య నిపుణులు.




## తలుపు వెనుక హ్యాంగింగ్స్ ఉంచితే!

భారతదేశంలో వాస్తు ప్రకారమే ఇంటి నిర్మించుకుంటారు. ఇల్లు కట్టాలంటే వాస్తును పక్కాగా ఫాలో అవుతారు. నిర్మాణంలో మాత్రమే కాదు ఇంట్లో ఉంచుకొనే వస్తువుల విషయంలో కూడా వాస్తు నియమలు పాటించాల్సిందే. లేదంటే చాలా ఇబ్బందులను ఎదుర్కుంటారు. ఇంట్లో వాస్తు నియమాలు పాటించకపోయినా.. అలాగే వాస్తు విషయంలో కొన్ని చిన్న చేసిన వాస్తు దోషాలు వస్తాయి. వీటి వల్ల ఇంట్లో సమస్యలు వస్తుంటాయి. అయితే డోర్స్ వెనుక హ్యాంగింగ్స్ ఏర్పాటు చెయ్యడం మంచిదేనా.? భారతదేశంలో వాస్తు ప్రకారమే ఇంటి నిర్మించుకుంటారు. ఇల్లు కట్టాలంటే వాస్తును పక్కాగా ఫాలో అవుతారు. నిర్మాణంలో మాత్రమే కాదు ఇంట్లో ఉంచుకొనే వస్తువుల విషయంలో కూడా వాస్తు నియమలు పాటించాల్సిందే. లేదంటే చాలా ఇబ్బందులను ఎదుర్కుంటారు. ఇంట్లో వాస్తు నియమాలు పాటించకపోయినా.. అలాగే వాస్తు విషయంలో కొన్ని చిన్న చేసిన వాస్తు దోషాలు వస్తాయి. వీటి వల్ల ఇంట్లో సమస్యలు వస్తుంటాయి. అయితే డోర్స్ వెనుక హ్యాంగింగ్స్ ఏర్పాటు చెయ్యడం మంచిదేనా.? చాలామంది వారి ఇంటి మెయిన్ డోర్స్, బెడ్ రూమ్ డోర్స్ వెనుక హ్యాంగింగ్స్ ఏర్పాటు చేస్తారు. వీటికి బట్టలను హ్యాంగ్ చేస్తూ ఉంటారు. దీనివల్ల రూమ్ మెస్సీగా కనిపించకుండా క్లీన్‌గా ఉంటుందని అనుకుంటారు. కానీ ఇలా డోర్స్ వెనుక హ్యాంగింగ్స్ ఉంచడం పెద్ద తప్పని వాస్తు శాస్త్రం చెబుతుంది. డోర్స్ వెనుక ఏర్పాటు చేసిన హ్యాంగింగ్‌స్‌కి కొన్ని రకాల వస్తువులను తగిలిస్తూ ఉంటారు. ఇలా చేస్తే ఇంట్లో పురోగతి తగ్గుతుందని పండితులు అంటున్నారు. వాస్తు ప్రకారం ఇంటి ద్వారం లక్ష్మీ దేవికి స్థానంగా చాలామంది నమ్ముతారు. అందుకే ఇలా డోర్ వెనుక భాగంలో హ్యాంగర్లు ఏర్పాటు చేయకూడదట. అలాగే కాకుండా ఖాళీగా ఉంది కదా అని ఇంటి డోర్ల మీద టవల్స్, బట్టలు ఆరబెట్టడం కూడా మంచిది కాదు అంటున్నారు వాస్తు నిపుణులు. ఇలాంటి చిన్న చిన్న తప్పుల కారణంగా ఇంట్లో ఆర్థిక సమస్యలు, చికాకులు, గొడవలు ఏర్పడతాయని వాస్తు శాస్త్రం చెబుతుంది.

# పగటి నిద్ర మంచిదా..?

ఉదయం లేచినప్పటి నుంచి పనిచేసి, మధ్యాహ్నం అయ్యేసరికి శక్తి సన్నగిల్లడం, ఏకాగ్రత తగ్గడం చాలా మందికి అనుభవమే. అయితే, మధ్యాహ్నం తీసుకునే పవర్ న్యాప్ లాంటి చిన్నపాటి నిద్ర కేవలం అలసటను తీర్చడమే కాదు, మీ మెదడును అక్షరాలా ఒక 'సాఫ్ట్ రీస్టార్ట్'. ఉదయం లేచినప్పటి నుంచి పనిచేసి, మధ్యాహ్నం అయ్యేసరికి శక్తి సన్నగిల్లడం, ఏకాగ్రత తగ్గడం చాలా మందికి అనుభవమే. అయితే, మధ్యాహ్నం తీసుకునే పవర్ న్యాప్ లాంటి చిన్నపాటి నిద్ర కేవలం అలసటను తీర్చడమే కాదు, మీ మెదడును అక్షరాలా ఒక 'సాఫ్ట్ రీస్టార్ట్' చేసినట్లుగా తాజా అనుభూతిని ఇస్తుందని సైన్స్ చెబుతోంది. పగటి నిద్ర మెదడును రిబూట్ చేస్తుంది. మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల మెదడు పనితీరుపై అద్భుతమైన ప్రభావం ఉంటుంది. చిన్నపాటి నిద్ర, మెదడులో సమాచారాన్ని నిల్వ చేసే హిప్పోక్యాంపస్ ప్రాంతాన్ని ఉత్తేజపరుస్తుంది. దీంతో, జ్ఞాపకశక్తి పెరుగుతుంది, కొత్త విషయాలను సులభంగా నేర్చుకునే సామర్థ్యం మెరుగవుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. నిద్రలేమి కారణంగా పగలంతా తగ్గే ఏకాగ్రత, చురుకుదనం మధ్యాహ్నం కునుకు తీయడం ద్వారా తిరిగి పెరుగుతాయి. ముఖ్యంగా, నిద్ర తర్వాత మెదడు మరింత వేగంగా, చురుకుగా పనిచేయడానికి సిద్ధమవుతుంది. సృజనాత్మకత పెరుగుతుంది. పవర్ న్యాప్‌లు మెదడును విశ్రాంతి స్థితిలోకి తీసుకువెళ్లి, సమస్యలను కొత్త కోణం నుంచి ఆలోచించేందుకు సహాయపడతాయి. ఇది సృజనాత్మకతను పెంచుతుంది. మధ్యాహ్నం నిద్ర కేవలం మెదడుకు మాత్రమే కాదు, మన శారీరక, మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది: చిన్న నిద్ర ఒత్తిడిని కలిగించే హార్మోన్ల స్థాయిని తగ్గిస్తుంది. దీంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర తర్వాత మనసు ఉల్లాసంగా మారుతుంది. ఇది చిరాకు, కోపాన్ని తగ్గించి, రోజులో సానుకూల దృక్పథాన్నిపెంచుతుంది. క్రమం తప్పకుండా మధ్యాహ్నం నిద్రపోయే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు సూచించాయి. మధ్యాహ్నం నిద్ర ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే, దాని సమయం చాలా ముఖ్యం. 10 20 నిమిషాల పాటు కచ్చితంగా నిద్రపోవాలి. కానీ దీర్ఘనిద్రలోకి జారుకోకుండా జాగ్రత్త పడాలి. మధ్యాహ్నం 3 గంటల తర్వాత నిద్రపోతే, రాత్రి నిద్రకు భంగం కలిగే అవకాశం ఉంది.





# మెరిసే అందమైన చర్మం కావాలంటే..!

ముఖ్యంగా కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని లోపలి నుండి ప్రోత్సహిస్తుంది. బయటి నుండి కూడా ప్రకాశవంతంగా కనిపిస్తుంది. బోర్డు-సర్టిఫైడ్ కాస్మోటాలజిస్ట్ నిధి తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో అలాంటి ఐదు డ్రై ఫ్రూట్‌స్‌ను గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ సహజమైన మెరిసే చర్మాన్ని కలిగి ఉండాలని కోరుకుంటారు. దీని కోసం తరచుగా ఖరీదైన ఉత్పత్తులు లేదా చికిత్సలను ప్రయత్నిస్తారు. కానీ, మీరు మీ రోజువారీ ఆహారంలో సరైన పదార్థాలను చేర్చుకుంటే, మీ చర్మం స్వయంచాలకంగా ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా, యవ్వనంగా మారుతుంది. ముఖ్యంగా కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని లోపలి నుండి ప్రోత్సహిస్తుంది. బయటి నుండి కూడా ప్రకాశవంతంగా కనిపిస్తుంది. బోర్డు-సర్టిఫైడ్ కాస్మోటాలజిస్ట్ నిధి తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో అలాంటి ఐదు డ్రై ఫ్రూట్‌స్‌ను గురించి వివరించారు. కాస్మోటాలజిస్టులు రోజూ 4-5 బాదం పప్పులు తినడం వల్ల మీ చర్మం ప్రకాశవంతంగా, మృదువుగా, స్పష్టంగా కనిపించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. బాదం పప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని లోపలి నుండి పోషించే కీలకమైన విటమిన్. ఇది చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తుంది. కొంతవరకు పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వాల్‌నట్‌స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి చర్మ స్థితిస్థాపకతను పెంచుతాయి. కొల్లాజెన్‌కు మద్దతు ఇస్తాయి. ఇది దృఢమైన, యవ్వనంగా కనిపించే చర్మానికి దారితీస్తుంది. వృద్ధాప్య సంకేతాలను తగ్గించాలనుకునే వారికి వాల్‌నట్స్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. జీడిపప్పులో రాగి ఉంటుంది. ఇది చర్మ ఆకృతిని మెరుగుపరుస్తుంది. సహజంగా మృదువుగా చేస్తుంది. కాబట్టి, మృదువైన చర్మం కోసం మీరు జీడిపప్పును మితంగా తినవచ్చు. హాజెల్ నట్స్ లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది బొద్దుగా, ఆరోగ్యంగా, ప్రకాశించే రూపాన్ని ఇస్తుంది. బ్రెజిల్ గింజల్లో మంచి మొత్తంలో సెలీనియం ఉంటుంది. ఇది చర్మాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించే పక్రియను వేగవంతం చేస్తుంది. ఫలితంగా సహజమైన మెరుపు వస్తుంది. అందువల్ల, డీటాక్స్ గ్లో కోసం మీరు బ్రెజిల్ గింజలను తినవచ్చు.

Printed, Published and Owned by B.PRAMOD KUMAR, B258, Phase1, Vanasthalipuram, Hyderabad70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor: N.Ramakrishna Reddy, email: citytimestd@gmail.com, RNI: APTEL/2001/5896